# కథానిలయం - 9వ వార్షికోత్సవం - రాచకొండ రచనా పురస్కారం - పుస్తకావిష్కరణలు



కారామాస్టారి జీవిత విశేషాలు చూపే ఐదు సి.డి.ల ఆవిష్కరణ.
ఎడమ నుంచి కుడికి : తుమ్మేటి రఘోత్తమరెడ్డి; వివినమూర్తి; జి.వి.ఎ. రామారావు నాయుడు; కారా; మునిపల్లె రాజు; సతీష్





అర్నాద్‌గారికి రాచకొండ రచనాపురస్కారం
ఎడమ నుంచి కుడికి : సాయి; రామతీర్థ; కారా; అర్నాద్; కవనశర్మ





'బంధం' - అర్నాద్ కథాసంపుటి ఆవిష్కరణ
ఎడమ నుంచి కుడికి : రచయిత అర్నాద్; ఆవిష్కర్త : కారా; పరిచయకర్త : వివినమూర్తి





'కథాప్రహేళిక కథలు' - వివినమూర్తి కథాసంపుటి ఆవిష్కరణ
ఎడమ నుంచి కుడికి : రచయిత వివినమూర్తి ఆవిష్కర్త : కారా; పరిచయకర్త : కవనశర్మ




బాల
(1945-1959)
పిల్లల పత్రిక సంపుటి
Abroad:
US $70
(Including packing and forwarding charges by Air Mail)
1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)
Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to :
1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500
వాహిని బుక్ ట్రస్ట్



వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly



# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)  న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**

బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (మువ్వల)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వెంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు


మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు (స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్టా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాడ్డీ
'నానా' (వద్దాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య






చెరువు ఆంజనేయ శాస్త్రి
పిళ్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
ముసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి (బ్ర. రాంబాబు & శాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి


**1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Abroad: US $70** *(Including packing and forwarding charges by Air Mail)*


Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500







# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 2. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 3. | తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి! | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | చెట్టు క్రింద చినుకులు | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 5. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | ... | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మేడ్ ఇన్ అమెరికా | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 7. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 8. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 10. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 11. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 12. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 13. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 14. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 15. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 16. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 17. | ఎన్నారై కథలు | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 18. | చీకటిలో చందమామ *(నవల)* | సత్యం మందపాటి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 19. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 20. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 21. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 22. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 23. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 24. | ఆత్మధృతి | ఆదూరి వెంకట సీతారామమూర్తి | ... | రు. 80-00 | రు. 70-00 |
| 25. | వెలుగు వాకిట్లోకి.... | శ్రీరాజ్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 26. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 27. | మధుమేహంపై విజయపథం | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 28. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 29. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | ... | రు. 30-00 | రు. 25-00 |
| 30. | ఇరాక్ డైరీ | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 31. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 32. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 33. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 34. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 35. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 36. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 37. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 38. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 39. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 40. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 41. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 42. | రమణీయం | అనామకుడు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 43. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 44. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 45. | బంధం | అర్నాద్ కథలు | ... | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

రచన
ఇంటింటిపత్రిక

సంపుటి : 5
సంచిక : 12
మార్చి : 2006

పేజీలు : 100
వెల :
రూ. 20/-

ముఖచిత్రం : **నందివాహనుడు** చిత్రకారుడు : అలనాటి నటుడు **'విశ్వం'**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

రవి దశ అనంతరం - డా॥ ఎ. సుబ్బారావు ... 21
కథాపీఠం :: తీపి కల యిక - శ్రీఉదయిని ... 32
కథాప్రహేళిక :: సౌందర్యపు చిరునామా ... 38
- సుధారమ
ఆమె - ఎమ్.వి.వి. సత్యనారాయణ ... 50
వీడ్కోలు - ఇలపావులూరి మురళీమోహనరావు ... 54
అంతరం - మంజరి ... 58
అడవి పూలు - బోయ జంగయ్య ... 63
మా ఊళ్ళో శివరాత్రి ... 73
- డా॥ జొన్నలగడ్డ మార్కండేయులు
ఇది తప్పంటారా? - పి.వి. శేషారత్నం ... 87
ఉచ్చు - తవ్వా ఓబుల్‌రెడ్డి ... 93

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## ప్రత్యేక రచన

తెలుగు సాంఘిక నాటకం - పరిణామం
- డా॥ డి.యస్.ఎన్. మూర్తి ... 69

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11
సాహితీవైద్యం - వసుంధర ... 42
అమెరికా కోకిలమ్మ పదాలు - డా. వేద ... 49
ముళ్ళకుర్చీలు - ఎలక్ట్రాన్ ... 77
అమెరికా ఆటవెలది కబుర్లు - నిశాపతి ... 92
రచనా సమీక్ష ... 97

## సీరియల్ రచనలు

ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 12
వీర విక్రమార్కము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 80

వచ్చే సంచికలో...

అనగనగా ఒక మంచికథ :: **సావిత్రి : పి.వి. రాజమన్నారు**
చాలా పెద్ద కథ :: **బోడి ఎల్లావు : ముప్పిడి ప్రభాకరరావు**
కథల పోటీలో బహుమతి పొందిన కథ :: **ఆసరా : వారణాసి నాగలక్ష్మి**

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

శాండిల్య మార్కెటింగ్
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

తెలుగు కథ పరిరక్షణకు నెలకొల్పిన 'కథానిలయం' తొమ్మిదవ వార్షికోత్సవం ఫిబ్రవరి 12న జరిగింది. ఈసారి రెండు రోజుల కార్యక్రమాలూ నిర్దేశించి సమయంలో పూర్తికావడం విశేషం. ఇందుకు సమయపాలనను నిర్దుష్టంగా పాటించిన వక్తలందరూ కారకులు. అందుకు వారందరూ అభినందనీయులు.

ఆనవాయితీ ప్రకారం ముందురోజు పుస్తకావిష్కరణలు జరిగేయి. 'రాచకొండ రచనా పురస్కారం' గ్రహీత అర్నాద్‌గారి కథాసంపుటి "బంధం", ఇదివరలో 'రచన'లో ప్రయోగాత్మకంగా ప్రచురింపబడిన వివినమూర్తిగారి "కథాప్రహేళిక కథలు" ఆవిష్కరింపబడ్డాయి. వీటిని వివినమూర్తి, కవనశర్మ పరిచయం చేశారు. ఇంకా "బెహరా వెంకట సుబ్బారావు కథలు", "తుమ్మేటి రఘోత్తమరెడ్డి కథలు" కూడా ఆవిష్కరింపబడ్డాయి. ఆపైన "తొలి తెలుగు కథ – ఏడు అభిప్రాయాలు" (కథానిలయం ప్రచురణ) ఆవిష్కరింపబడింది. వీటన్నింటినీ ఆవిష్కరించినవారు కథల మాస్టారు కాళీపట్నం రామారావుగారు.

తొలి తెలుగు కథలుగా ఏడు కథలు ఇప్పటికి గుర్తింపబడ్డాయి. వాటిని పుస్తకరూపంలో 'కథానిలయం' ప్రచురించింది. ఈ 60 పేజీల పుస్తకం ఖరీదు రు. 30/-. దీన్ని కావాలనుకున్నవారు రు.50/– కథానిలయంకి పంపి రిజిస్టర్ పోస్టు / కొరియర్ ద్వారా పొందవచ్చు. ఈ ఏడు కథలనూ వీలువెంబడి 'రచన'లో ప్రచురించడం జరుగుతుంది.

'కథానిలయం' వార్షికోత్సవ సభలో సర్వశ్రీ నవీన్, పెద్దిభొట్ల సుబ్బరామయ్య, మునిపల్లె రాజులు చెప్పుకోదగిన కథా ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంలోనే 'కారా'గారి జీవితం మీద తీసిన లఘు చిత్రాన్ని ఐదు సిడీలలో ఆవిష్కరించారు. ఈసారి కారా మాస్టారు 'కథానిలయం'లో నామమాత్రపు జీతాలకు అంకిత భావంతో పనిచేస్తున్న కుర్రాళ్ళని పేరుపేరునా పరిచయం చేశారు. అలాగే భవిష్యత్తులో 'కథానిలయం' ట్రస్ట్‌బోర్డ్‌లోకి ట్రస్టీలుగా తీసుకోబోయే వారిని కూడా పరిచయం చేశారు.

ఆ మీదట 'రాచకొండ రచనా పురస్కారం' సభ జరిగింది. పురస్కార గ్రహీత కథలను విశ్లేషణాత్మకంగా శ్రీరామతీర్థ సభికులకు పరిచయం చేశారు. పురస్కారాన్ని స్వీకరించిన శ్రీ అర్నాద్ తన రచనా నేపథ్యం గురించి, భేషజాలకు పోకుండా, వాస్తవాలతో కూడిన వివరాలను చెప్పారు.

'కథానిలయం' ప్రారంభించిన నాటి నుంచీ "ఇది నా ఒక్కడిదీ కాదు. తెలుగు కథకులందరిదీనూ. మరే ఇతర సంస్థకూ, వర్గానికీ, వాదానికీ, ప్రాంతానికీ మాత్రమే పరిమితం కాదు. ఇది గుర్తెరిగి అందరూ దీనికి సహకరించాలి" అంటూ కారా మాస్టారు చెప్పుకుంటూ వస్తున్నారు.

'కథానిలయం' తెలుగు కథలకులందరిదీ. దీన్ని పరిపుష్టం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి.

**160**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




కథలతో, కవితలతో, ఆహ్లాదకరమైన రచనలతో వెలువడిన డిసెంబరు సంచిక కనులవిందు కలిగించిందనడంలో ఆశ్చర్యం కలుగలేదు. 'కవనశర్మ'గారి 'భగీరథ యత్నాలు' – వినసొంపుగా విజ్ఞానదాయకంగా కూడా ఉంది. 'అనువాద సాహిత్యం'కు అందమైన ప్రతీకను ఎన్నుకుని ముఖచిత్రంగా వెలువరించిన మీ సహృదయానికి కృతజ్ఞతలు చెప్పాలి తప్పదు. అంతకుమించి మీ సంపాదకీయం తలమానికం. అనువాద సాహిత్యానికి అనుగుణంగా ఉంది. ఇప్పుడు ముఖ్యంగా శరత్ సంపుటాలు లభ్యమవుతున్నా సామాన్య పాఠకునికి అందుబాటులోలేని స్థాయిలో ధరలు శిఖరాయమానమై వుండడం దురదృష్టం. అప్పట్లో శరత్ సంపుటాలకు 'నీలకంఠం' అనువాదాలూ వెలువడిన గుర్తు. అప్పట్లో (60వ దశకంలో) 2 రూపాయలకు 'మహాప్రస్థానం' 3 రూపాలయకు సినారె కవితా సంపుటాలు, 5 రూపాయలలోపు సోవియట్‌లో అమూల్య ప్రచురణలు అందుబాటులో ఉండేవి. ప్రచురణ వ్యయం పెరిగిందనడంకన్నా అనూహ్యమైన లాభాపేక్ష ప్రకాశకులను వరించిందని చెప్పుకోవచ్చు. మీరు చేస్తున్న అనువాద కృషి ప్రశంసార్హం. అలాగే తెలుగు రచనలు ఆంగ్లానువాదాలను కవితలతో ప్రారంభించగలరని ఆకాంక్ష.

**– రావెల పురుషోత్తమరావు** *(గుంటూరు)*

2006 జనవరి సంచికలో నా కథ "సీమాంతరం" ప్రచురించినందులకు ధన్యవాదాలు. సుమారు 15 మాసాల నిరీక్షణ. కథపైన "ఆధునికానంతర కథ" అని ఉపశీర్షిక ఉంచితే బాగుండేది. అలాగే చిత్ర రచనలో మరింత సృజనాత్మకత ప్రదర్శించాల్సింది. ఇప్పటి వరకూ నాకు కాంప్లిమెంటరీ కాపీ అందలేదు.

**– పురాణపండ రంగనాథ్** *(విజయవాడ)*

*(మీరిచ్చిన చిరునామా: 29-12-14, విజయవాడ- 522 002. దానికే పత్రిక కాపీని పంపడం జరిగింది. పూర్తి చిరునామా యివ్వకపోతే ఇలాంటి అపార్థాలకు చోటు దొరుకుతుంది. – సం॥)*

జనవరి నెల 'రచన' ముద్దబంతి పూవులాంటి ముగ్ధ రంగు రంగుల రంగవల్లికలను దిద్దుతున్న ముఖచిత్రంతో చూడగానే ఆకర్షించేలా వుంది. ప్రత్యేక రచనలోని "వేమన" గురించిన వ్యాసం తెలియని విషయాలను తెలిపింది. అన్ని కథలూ కూడా చక్కటి కథా సంవిధానంతో ఆద్యంతం విడవకుండా చదివేలా వున్నాయి. డి. కామేశ్వరిగారి డిటెక్టివ్ కథ "నేరం దాగదు"లో నేరస్థుడు ఎలాగైనా పట్టుపడ్తాడని తెలియజేసింది. ముగింపు కొంచెం ఊహించగలిగాము.

ఈ నెల 'కథాపీఠం'లో ప్రచురించిన "సదభిప్రాయము" మామూలు కథలకి భిన్నంగా కొత్త ఇతివృత్తం కలది. ఎవరినైనా సరే ఎదుటివారి గురించి అభిప్రాయం చెప్పమంటే ముఖం ఎదురుగా ఒక రకంగా, వెనుకాల ఒక రకంగా చెప్తారు. ముఖ్యంగా ఆఫీసుల్లో ఇలాంటివి బాగా అనుభవద్యోతకాలు. ఎవరి దగ్గరి వారి మాట చెప్పి, వారిని పొగిడి పని చేయించుకోటం కోసం, వారికి నచ్చని వారి గురించి దురభి ప్రాయం కలిగేలా చెప్పడం, బహుశా మానవ నైజం ఏమో మరి.

ఇలాంటి ఇతివృత్తంతోనే సుమారు పాతికేళ్ళ కిందట అనుకుంటా ఒక నాటకాన్ని ఎవరో ప్రదర్శించగా చూడడం తటస్థించింది. ఆ నాటకం పేరు "వెళ్ళిపోయే వ్యక్తులు". ఒక చోట నలుగురు స్నేహితులు కలిసి కబుర్లు చెప్పుకుంటూ ఒక్కొక్కరే వెళ్ళిపోతుండడంతో మిగతావారు, ఆ వెళ్ళిపోతున్న వ్యక్తి గురించి చేసే విమర్శలు ఆ నాటకం. ఏమైనా మనిషి యొక్క "బలహీనతను" చక్కగా చాటి చెప్పిన కథ 'సదభిప్రాయము'. రచయితకు అభినందనలు.

**– వేదుల పార్వతి** *(హైదరాబాద్)*

'మూడు ప్రశ్నలు – ఒకే సమాధానం' నెం. 130, 139లకి విజేతలలో నన్ను ఎంపిక చేసి నాకు మీరు పంపిన "ఈ నేలా – ఆ గాలీ', 'దానిమ్మ పండు' అనే రెండు రచనల సంకలనం, కథా కదంబం అందాయి. మీరు ఇంత నిజాయితీగా ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లో ఉన్న నాకు ఇవి పదిలంగా అందేటట్లు పంపారు. వీటి విలువ అపారం. ఇవి కలకాలం ఎంతో విలువగా దాచుకునే సంపద. నాకు చాలా ఆనందంగా ఉంది. నేను చాలా కాలంగా మీ 'రచన' ప్రియపాఠకురాలిని. ఎంతోమందికి 'రచన' గురించి చెప్పి, శాశ్వత చందాదారులుగా చేర్చాను. ఇటీవల కాలంలో నలుగురం కలుసుకుంటే, మీ 'రచన' గురించి, దాని సాహిత్యపు విలువల గురించే మాట్లాడుకుంటాం. 'రచన'లో 'పజిలింగ్ పజిల్' పెట్టి, మా మెదడకు పదును పెడుతున్నారు. ప్రవాసాంధ్రులమైన మాకు 'రచన' పత్రిక ఆంధ్రదేశంలో ఉన్న అనుభూతిని కలిగిస్తోంది. మీకు హృదయపూర్వక ధన్యవాదాలర్పిస్తూ...

**– మున్నంగి కుసుమ** *(ఘజియాబాద్)*

**వచ్చే సంచికలో ప్రారంభం**

**శ్రీమతి నరశిపురం ఆదిలక్ష్మి విశ్లేషణాత్మక నవలల పోటీలో బహుమతి పొందిన నవల**



Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai<br>1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2006 Signature of the Publisher.

Your editorial on Smt. Bhanumathi in the February issue of Rachana 2006 is very interesting and I liked it very much because it expresses my views also about the great artist. I happend to meet her briefly at a meeting in Visakhapatnam in late Fortys. The impressions I had at that time are still vivid in my memory.

People criticise her for her "Ahamkaaram". To me, she is a multi talented person and I respect her. I happened to do a radio program here some years ago using material from her interview published in the 1999 Special Issue of Rachana and our listeners very much appreciated it.

- ***Durvasula Murthy*** *(Australia)*

సంక్రాంతి సంచిక వైవిధ్యం గల రచనలతో బాగుంది. సంపాదకీయంలో 'లైట్ రీడింగ్' గురించి రాస్తూ కామేశ్వరిగారి డిటెక్టివ్ రచన ప్రచురించడం వుచితంగా ఉంది. వేమన తులనాత్మక పరిశోధనా వ్యాసం, రంగుల రాట్నం కథ, అనువాద కథలు బాగున్నాయి. విశేష రచన శీర్షికలో యాత్రాకథనాలు కూడా ప్రచురిస్తే బాగుంటుంది.

వసుంధరగారి 'ఆ తోటలో ఆరాధనాలయం' సీరియల్ నాటకీయంగా ప్రారంభమై ఆకట్టుకుంది. ఎ.ఎస్. లక్ష్మిగారి 'అద్దంలో మనం' వ్యాస సంపుటి గురించిన సమీక్ష సమగ్రంగా వుంది.

'రచన' అన్ని వర్గాల పాఠకుల అభిరుచులకి తగినట్లు రూపొందించినందుకు అభినందనలు. భానుమతిగారి మంచికథ కోసం యెదురు చూస్తున్నాము.

**– ఆర్. గౌరీపతిశాస్త్రి** *(విశాఖ)*

తరానికి తరానికి మధ్య అంతరాలు పెరిగిపోతున్నప్పుడు మనుషుల పట్ల చూపించే ఆదరాభిమానాల్లో కూడా తీవ్రమైన మార్పులు రావటాన్ని సునిశితంగా చెప్పిన కథ అర్నాద్ గారి 'బంధం'. ఒక మంచికథ.

ఈ కథలో వ్యక్తుల ప్రవర్తన, వాళ్ళ అవసరాల్ని అనుసరించి ఎట్లా మారుతుందో సమగ్రంగా ప్రదర్శించబడింది. మనుషులు పనులు చేస్తున్నంత వరకూ, తమ పనుల కోసం ఇతరులపై ఆధారపడనంత వరకూ విలువను, గౌరవాన్ని పొందుతారు. వయసుపైబడే కొద్దీ, శక్తి హరించుకు పోయే కొద్దీ వాళ్ళు బరువుగా కనిపిస్తే అది కృతఘ్నతకి గుర్తే.

రమణయ్య జీవితం భార్య మరణంతో మారిపోతుంది. ఇద్దరు కూతుర్లు, కొడుకు – ముగ్గురికీ అతడంటే ఆపేక్ష వుంది. అయితే ప్రయోజనాలతో ప్రమేయం లేకుండా మాత్రం తండ్రి బంధాన్ని వారు కొనసాగించలేకపోవటం మానవ సంబంధాల్లో, ముఖ్యంగా కుటుంబ సంబంధాల్లో, వచ్చిన మార్పుకు ఉదాహరణ మాత్రమే. వస్తు సంస్కృతి పెరిగిపోయి మనుషులకు సైతం విలువ కట్టే దుస్సాంప్రదాయం ఒకటి మొదలైన తర్వాత స్త్రీలు, పిల్లలు, వృద్ధులకు నిజమైన ప్రేమ, అభిమానాలు లభించటం లేదు.

మనిషి ఎంత వృద్ధుడైనా అనుకోవాలే కానీ ఒంటరిగా బ్రతకగలడు. జీవితాన్ని ఎప్పటికప్పుడు కొత్తగా ఏర్పరచుకోనూగలడు. పిల్లల ప్రవర్తనతో విసిగిపోయిన రమణయ్య వృద్ధాశ్రమంలో చేరినా అతడిలో జీవితోత్సాహం నీరుకారిపోలేదు. జీవితాన్ని కొత్త ఆశలతో, ఆశయాలతో పునర్నిర్మించుకోవటం కథలోని గొప్ప విషయం.

**– కె.యన్. బాలాజీ** *(పలమనేరు)*

## ముందుమాట

మన సమాజంలో ఆంక్షలెక్కువున్నది మహిళలకు. విమర్శనాస్త్రాలు మహిళలకు. అభద్రతాభావం మహిళలకు. ఐనా వారినుంచి అన్ని రంగాల్లోనూ అంతర్జాతీయస్థాయి ప్రముఖులు పుట్టుకొస్తున్నారు. సాహితీరంగానికి వస్తే 'సత్కాలక్షేపం నుంచి స్త్రీవాదం దాకా' తెలుగునాట వారి ప్రభావం తిరుగులేనిది. ఐతే రచయిత్రుల సంఘీభావాన్నీ, భావవైశాల్యాన్నీ కించపరిచే తప్పుడు ప్రచారాలు తరచుగా వినిపిస్తూంటాయి.

హైదరాబాదులో రచయిత్రుల ఆధ్వర్యంలో నడుస్తున్న సాహితీ సంస్థలు కొన్ని ఉన్నాయి. వాటిలో సఖ్యసాహితి, లేఖిని ఇటీవలే మాకు పరిచయమయ్యాయి. సఖ్యసాహితిలో వేదుల శకుంతల, వాసిరెడ్డి సీతాదేవి, అబ్బూరి ఛాయాదేవి వంటి ప్రముఖ రచయిత్రులు ఏటా సాటి రచయిత్రులను నగదు, శాలువ, జ్ఞాపికలతో సత్కరించడం వారి సహృదయతకు నిదర్శనమైతే తెలుగు సాహితికి శుభసంకేతం. రచనకు చిర పరిచితులైన ఎన్నారై రచయిత సత్యం మందపాటి ఇటీవల హైదరాబాదు సందర్శిస్తే ఆ సందర్భంగా స్త్రీపురుష విభేధం పాటించకుండా సాహితీపరులకు వేదికగా మారిన లేఖిని సంస్థ అభినందనీయం. తెలుగువారి అభిమాన నాయకుడు నందమూరి తారక రామారావు పేరిట ఒక ఎడ్యుకేషనల్ సొసైటీని నెలకొల్పి తెలుగు నవలలను సత్కరించడానికి పూనుకున్న నందమూరి లక్ష్మీపార్వతి సరస్వతీసేవాకాంక్ష అభినందనీయం. సంస్థాగత సాహితీసేవలో ఇది నిస్సందేహంగా మహిళల ముందంజ.

తెలుగు మహిళకు జోహారు.

*- వసుంధర*

# సాహితీ వైద్యం

నిర్వహణ: వసుంధర



## ఉత్తరాలు

**పి.వి., సిర్పూర్ కాగజ్‌నగర్**

"...జనవరి రచనలో మీ ముందు మాటలో వివిధ సాహితీ ప్రక్రియలకు 'టీమ్ ఇండియా' స్ఫూర్తి కావాలన్నారు. ఇది తెలుగు భాషాభిమానులందర్నీ ఆనందపర్చింది. కథానిలయంకు కథలు రచయితలే పంపాలా, వారు సేకరిస్తారా? అన్ని కథలనూ స్వీకరిస్తారా లేక నచ్చిన వాటినే తీసుకుంటారా?..."

❀ అచ్చులో వచ్చిన ప్రతి తెలుగు కథా కథానిలయానికి కావాలి. ఇటీవలి ప్రముఖ పత్రికల్లో రచనలను వారే సేకరిస్తున్నారు. కానీ వారికి రచయితల వివరాలు కూడా కావాలి కాబట్టి ప్రతి రచయితా తన, రచనల వివరాలను కథానిలయానికి పంపితే బాగుంటుంది.

"...రచనలో వచ్చిన నా రచనలను ఇతర భాషల్లోకి అనువదించడానికి రచన పత్రిక నుంచి అనుమతి తీసుకోవాలా?"

❀ ఏ పత్రికలోనైనా (మాకు తెలిసినంత వరకూ చందమామను మినహాయించి) ప్రచురితమైన మీ కథపై సర్వ హక్కులూ మీవే. అనువాదానికి అనుమతి అవసరం లేదు.

**వి.వి., కాకినాడ**

"...మీ 'ఆ తోటలో ఆరాధనాలయం' ప్రారంభంలోనే నన్ను విశేషంగా ఆకర్షించింది. బ్రహ్మావధానిగారు కథను ఎన్ని మలుపులు తిప్పనున్నారో. ఆయన వ్యవహారం భలే థ్రిల్లింగ్‌గా ఉంది. ఇటువంటి నవల ఏకబిగిన చదవాలి కానీ మళ్ళీ నెల దాకా ఆగక తప్పదు..."

❀ ధన్యవాదాలు.

"...ఫిబ్రవరి సాహితీవైద్యంలో మీ క్లాస్‌మేట్ అందే గోపాలకృష్ణమూర్తిగారి కథల ప్రస్తావన బావుంది. అప్పట్లో ఆయన కథలను అభిమానించే పాఠకులలో నేనొకణ్ణి. ఉషా - గోపాలంల ప్రేమ కథలు మంచి హాస్యధోరణిలో చక్కగా ఆకట్టుకునేవి. అందుచేతనే ఆ జ్ఞాపకాలు ఇప్పటికీ మిగిలాయి. ఆయన కథల్లో విశాఖ నేపథ్యం ఎక్కువగా ఉండేది. ఎల్లమ్మతోటకు 'ఎల్లీస్ గార్డెన్' అన్న ప్రయోగం, నెంబర్ టెన్ బస్సు ప్రయాణాలు, 'ఇచ్చట కాళ్ళు పెట్టరాదు' అని రాసిఉన్న బోయినెట్ మీద కూర్చుని గోపాలం చేసే ప్రయాణాలు, 'పింగ్ పాంగ్ బాల్' ఇత్యాది సన్నివేశాలు ఇంకా నాకు గుర్తుండడం ఆ రచయిత గొప్పతనానికి నిదర్శనం అనుకుంటాను..."

❀ మా పాయింట్సుకు మీరిచ్చిన జాయింట్సుకు ధన్యవాదాలు.

"...అందే గోపాలకృష్ణమూర్తిగారు 'అందేవ్' అన్న పేరుతో సంగీత సమాచారాన్ని అందించడం గుర్తుంది. రాజమండ్రి నుండి వెలువడే 'జోకర్' హాస్య పత్రికలోనూ, విశాఖ నుండి వెలువడే 'కోమలి', హైదరాబాదు నుండి వెలువడే 'జ్యోతి' మాసపత్రికలలోనూ కూడా ఆయన శీర్షికలు వచ్చేవని జ్ఞాపకం. తెలుగు, హిందీ సినీ సంగీతానికి ఇంగ్లీషు మాతృకల వివరాలు రికార్డు నంబర్లతో సహా అందజేసే ఆయన పరిజ్ఞానానికి మా మిత్రబృందం ఆశ్చర్యపడేవాళ్ళం. అప్పట్లో సంగీత శీర్షికల మీద కొన్ని పుస్తకాలు వెలువడినట్లు గుర్తు..."

❀ అతడు ఆంధ్రా యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ కల్చరల్ సెక్రటరీగా ఉండేవాడనీ ప్రముఖ సాహితీ పరులనెందరినో వేదిక మీదకు తెచ్చే

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# తెలుగు సాంఘిక నాటకం - పరిణామం

తెలుగు సాంఘిక నాటక పరిణామ క్రమాన్ని రచనాపరంగాను, ప్రదర్శనాపరంగాను పరిశీలించవలసిన అవసరం ఉంది. ఆధునిక కాలంలో కోరాడ రామచంద్ర శాస్త్రిగారి "మంజరీ మధుకరీయంతో", 1860లోనే నాటక రచన ప్రారంభమయినట్లు పరిశోధకుల ద్వారా మనకు తెలుస్తోంది. అలాగే 1880లో కందుకూరి వీరేశలింగం పంతులుగారి 'వ్యవహార ధర్మ బోధిని' నాటకంతో ఆధునిక నాటక ప్రదర్శన ప్రారంభమైనట్లు కూడా తెలుస్తోంది. తెలుగునాట ఇలా ప్రారంభమైన రచన – ప్రదర్శనారీతులు ఎలా మార్పులు చెందుతూ పయనించినాయో ఉన్న పరిధిలో క్లుప్తంగా వివరించడానికి ప్రయత్నిస్తాను.

సాంఘిక నాటకం అంటే నాటకంలో సంఘాన్ని ప్రతిబింబించడం, అని మనం సూక్ష్మంగా చెప్పుకోవచ్చు. సంఘంలోని వ్యక్తులు, వారి భాష, ఆచార వ్యవహారాలు, సమస్యలు, సంఘటనలు ఈ సాంఘిక నాటకాలు చూపిస్తాయి. 1860 దశకంలో ఫ్రాన్స్ దేశంలో ఉద్భవించిన 'న్యాచురలిజమ్', 'రియలిజమ్' అనే సిద్ధాంతాలతో సాంఘిక నాటకాలు ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిపోయాయి. తెలుగు నాటక రచనలో 1880లో వావిలాల వాసుదేవశాస్త్రి గారి 'నందకరాజ్యం' మొట్టమొదటి సాంఘిక నాటకం అని చెప్పొచ్చు. ఆ కాలంలో నందకుడనే జమిందారు రాజ్యంలో ఉద్యోగులు ప్రజలను బాధించడం, చివరలో నిజం తెలుసుకొని జమిందారు ఉద్యోగులను శిక్షించడం ఇందులోని కథాంశం. అయితే ఈ నాటకం ప్రదర్శింపబడిన దాఖలాలు లేవు. అదే సంవత్సరం కందుకూరు వీరేశలింగంగారు 'వ్యవహారధర్మబోధిని' బ్రాహ్మ వివాహము' అనే రెండు సాంఘిక ప్రహసనాలని కూడా రచించారని తెలుస్తోంది. అయితే ఆధునిక నాటక యుగంలో




మొట్టమొదట ప్రదర్శింపబడ్డ నాటకం లేదా ప్రహసనం 'వ్యవహార ధర్మబోధిని' అని పంతులుగారు తమ స్వీయచరిత్రలో వివరించారు. కాని ఎలా ప్రదర్శించారో, ఏ తేదీనాడు ప్రదర్శించారో వివరాలు తెలియటం లేదు. ఆ తరువాత గురజాడ అప్పారావుగారు 1892లో 'కన్యాశుల్కం' నాటకాన్ని రాస్తే, అదే సంవత్సరం ఆగస్టు నెలలో విజయనగరం రాజావారి ఆధ్వర్యంలో నిర్వహించబడే జగన్నాథ విలాసిని నాటక సమాజంవారు ప్రదర్శించిన విషయం అందరికీ తెలిసిందే. 1917లో పానుగంటి లక్ష్మీనరసింహారావు గారు 'కంఠాభరణం' అనే సాంఘిక నాటకం రాసేదాకా గురజాడ తరువాత తెలుగులో సాంఘికనాటక రచన జరగలేదనే చెప్పొచ్చు. 'కంఠాభరణం' పూర్తి హాస్య నాటకం. ఇంట్లో మగవాళ్ళు నిద్రపోయిన తరువాత ఇద్దరు ఆడవాళ్ళు సర్కస్ చూడటానికి బయలుదేరి అనేక చిక్కుల్లో ఇరుక్కుని చివరకు బయటపడేసరికి తెల్లవారుతుంది. నాటకం మొత్తం విచిత్ర స్వభావాలు కల పాత్రలు, నాటకీయత గల సన్నివేశాలతో పూర్తి హాస్యభరితంగా ఉంటుంది. పానుగంటి వారే మరికొన్ని సాంఘిక నాటకాలు కూడా రాసారు.

1920 తరువాత నాటక రచనలో నూతన ప్రయోగాలు జరిగాయని చెప్పొచ్చు. దేశభక్తి ప్రబోధకాలు, సంఘ సంస్కరణోద్దేశ్యంతో రాయబడ్డ నాటకాలు, సంఘ తిరస్కరణ నాటకాలు, ప్రదర్శనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాయబడ్డ నాటకాలు అనేకంగా వచ్చాయి. శ్రీ దామరాజు పుండరీకాక్షుడు దేశభక్తి ప్రబోధంతో రాసిన 'గాంధీ విజయం', 'పాంచాల పరాభవం', 'శ్రీకాళ్ళకూరి నారాయణరావు గారి సంస్కరణ నాటకాలు, చింతామణి, వరవిక్రయం, మధుసేవ మొదలయినవి ప్రసిద్ధిగాంచిన సాంఘిక నాటకాలు. సమాజంలో నాటుకుపోయిన సంప్రదాయాన్ని, మూఢ నమ్మకాల్ని, కులాధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరి, ముద్దుకృష్ణ, ఆమంచర్ల గోపాలరావు, గుడిపాటి వెంకటచలం మొదలయిన రచయితలందరు నాటక రచనలు చేశారు. అయితే వీరి రచనల్లో ప్రత్యేకత ఉంది. పౌరాణిక కథలకు సమకాలీన సాంఘిక సమస్యలు జోడించి చిత్రీకరించారు. దీన్ని ఇంగ్లీషులో Reinterpretation అంటారు. ప్రదర్శనా సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రచనలు చేసిన వాళ్ళలో 'అల్లిముఠా' రచయిత కొప్పరపు సుబ్బారావు 'ఒకే కుటుంబం' రాసిన శ్రీ పింగళి నాగేంద్రరావు మొదలయిన వారిని చెప్పుకోవచ్చు. ఈ పైన పేర్కొన్న నాటకాలన్ని చాలా వరకు ప్రదర్శింపబడ్డట్టుగా తెలుస్తోంది.

1930 తరువాత 45 వరకు సాంఘిక నాటక రచన ముందు తరాలకి మార్గదర్శకమైంది. శ్రీయుతులు పి.వి. రాజమన్నార్, బళ్ళారి రాఘవ, కె.వి. గోపాలస్వామి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**డా. డి.యస్.యన్. మూర్తి**




*(గత సంచిక తరువాయి)*

**ఆశ్వాసము - నాలుగు**

**ఏడవ బొమ్మ కథ**

శ్రీలక్ష్మి విభుడైన విష్ణుమూర్తిని మదిలో సేవించి, ఒక శుభ ముహూర్తాన సింహాసనాన్ని సాధించాలనే పట్టుదలతో మళ్ళీ మండపానికి వచ్చాడు భోజుడు.

అప్పుడు అక్కడున్న సాలభంజిక నవ్వి, "రాజా! అక్కడే ఆగు! విక్రమార్క విభునంతటి తెంపు లేక నీవీ సింహాసనాన్నెక్క తగదు. ఆ మహారాజు ధైర్య సాహసాలు తెలుసుకోవాలంటే విను" అని ఇలా చెప్పసాగింది.

"ఉజ్జయినీ పురాన్నేలిన మా విక్రమార్కుడు సత్యశీలి. ఉత్సాహ వంతుడు. సకల భోగభాగ్యాలున్నవాడు. ఆతని రాజ్యంలో ప్రజలు కూడా నిత్య సంతుష్టులై రాగద్వేషాలకు, అరిషడ్వర్గాలకు అతీతులై వన్నెకెక్కినవారు.

అటువంటి నరనాధుని నగరంలో సద్గుణ సంపన్నుడై సంపదలో కుబేరుని పోలిన 'ధనదుడు' అనే వర్తకుడు ఒకడుండేవాడు. ఆతడు ధర్మనిరతుడై, సజ్జన సాంగత్యంలో కాలం గడుపుతూ, ఐహిక సుఖాల మీద మోజులేక, పరలోక చింతనలో మునిగితేలుతూ ఉండేవాడు. ఈ జన్మ పావనం కావాలంటే దైవదర్శనం ఆవశ్యక మని నమ్మి, రాజు వద్ద సెలవు తీసుకుని, అందుకోసం బయలు దేరాడు.

సపరివారంగా దేశాటన చేస్తూ, ఆ వర్తకుడు దుర్గములు, ఊళ్ళు, నదులు దాటి ఒకనాడు చక్కటి చెట్లున్న ఒక ఉద్యానవనం చేరుకున్నాడు. అక్కడ కొంచెం సేద దీర్చుకుని, ఆ ప్రాంతాన్ని కొంత పరిశీలించి చూశాడు. దగ్గరలో చక్కని పాలరాతి మెట్లు అమర్చిన ఒక బంగారు భైరవాలయం కనిపించింది. ఆ గుడికి ఎదురుగా నీటితో నిండిన తటాకం ఉంది. ఈతడు భగద్భక్తుడు కాబట్టి, కొలనిలో స్నానం చేసి, భగవంతుడిని పూజించే కోరికతో ఒంటరిగా ఆ భైరవాలయంలో ప్రవేశించాడు. అక్కడ ఎనిమిది భుజాల్తో, రత్నాభరణాల్తో, రక్తచందనాన్ని పోలిన శరీరకాంతితో, విషజ్వాలలు కక్కుతున్న పాములతో, భయం పుట్టించే, కేశ, ముఖ, దంష్ట్రాయుతుడై భయంకరాకారంలో ఉన్న భైరవమూర్తిని చూసి, భయభక్తులతో నమస్కరించాడు. ప్రక్కనే ఉన్న పలకపై రాసి ఉన్న పద్యాన్ని ఇలా చదివాడు.

*ఆ॥వె॥ ఎవ్వడైన నిచటి కేతెంచి తన తల*
*తానె త్రెంచుకొనిన తక్షణంబు*
*మెండెములును తలలు రెండు నంటికొనగ*
*పతియు, పడతు కయును బ్రతుకు గలరు!*

ఈ చిత్రమైన పద్యానికి పరమార్థం ఏమిటా అని ఆలోచిస్తూ పక్కనే పడి వున్న దంపతుల కళేబరాల్ని చూసి, భయంతో కళ్ళు మూసుకున్నాడు. వెంటనే 'ఇదేదో చంపుడు గుడిలా ఉందిరా దేవుడా! ముందు ఇక్కడి నుంచి బైటపడాలి' అని ఎలాగో గుండెలు చిక్కబట్టుకుని తన పరివారాన్ని చేరుకున్నాడు. ఆ రాత్రి అక్కడెలాగో గడిపి మరునాడు ప్రయాణమై, ఓడనెక్కి సముద్ర మధ్యంలో ఉన్న ద్వారకా నగరాన్ని చేరుకున్నాడు. అక్కడ దుష్టశిక్షకుడు, శిష్ట రక్షకుడు అయిన గోపాలకృష్ణుని దర్శించుకుని, ఆ దేవునికి బంగారము, మణులతో సేవలర్పించి ఇలా కీర్తించాడు:

"ఓ గోపాలకృష్ణా! బ్రహ్మ, సరస్వతి, లక్ష్మి, మన్మధాది దేవతలు, నీ కుటుంబ సభ్యులుగా, నిన్ను, నీ పాలిటివారినీ ప్రతినిత్యమూ అలరిస్తూండగా, పాలవెల్లి ఇల్లుగా, చక్కని సంసారాన్నీదే నీకివే నా నమోవాకములు. ఓ నీరజాక్షా! నీ పాదతీర్థం పవిత్రం అనడానికి శివుడే సాక్షి. నీవు సర్వోపగతుడవు అనడానికి ఉక్కుస్తంభమే సాక్షి. గజేంద్ర మోక్షమే నీవు భక్తవరదుడవనుటకు సాక్షి. ఆచంద్రతారార్కమైన నీ దాన శక్తికి ధ్రువుడే సాక్షి. నీ ఓరిమికి నీ తలదన్నిన తాపసి సాక్షి. నీ భోగభాగ్యాలకి ఆదిలక్ష్మియే సాక్షి. నీవే సర్వజగద్రక్షకుడవనుటకు బ్రహ్మ సాక్షి. నిన్ను వర్ణించనే నెంతటివాడను!

*జయకృష్ణ! జయకృష్ణ! కృష్ణ! స్థిరాస్యందన స్థాన నానాదిన

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

* ఇది మూల గ్రంథంలో ఉన్న ముక్తపదగ్రస్త నిరోష్ఠ్య దండకము.